క్లుప్తంగా

దాతల సహకారం అభినందనీయం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న తాటిపర్తి చంద్రశేఖర్

పుల్లలచెరువు: గ్రామాల్లో మంచినీటి అవసరాలను గుర్తించి ప్రజల దాహార్తి తీర్చేందుకు దాతల సహకారం అభినందనీయమని నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. మండల కేంద్రంలో ఎల్.వెంకటయ్య, మరియమ్మ లజ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు శనివారం మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా తాటిపర్తి చంద్రశేఖర్ ప్రారంభించారు. మండల పార్టీ కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి, ఎంపీపీ వెంకటయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ రఘు, యూత్ అధ్యక్షుడు నాగేశ్వరరావు, సర్పంచ్‌లు కోటిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, బాలునాయక్, వెంకటరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ గంగరాజు, నాయకులు ఆవులయ్య, గొడుగు ఆంజనేయులు, దానియేలు, కోటేశ్వరావు, దినేష్, బచ్చయ్య, మరియదాసు, వెంకటయ్య, రవణమ్మ, హనుమంతరావు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ కార్యకర్త మృతి

● తాటిపర్తి నివాళి

పుల్లలచెరువు: అనారోగ్య కారణాలతో శనివారం పుల్లలచెరువులో వైఎస్సాఆర్ సీపీ కార్యకర్త నాగూర్ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ నేరుగా నాగూర్ ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి, ఎంపీపీ వెంకటయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, బాజీ, ఖాసింవలి, ఏడుకొండలు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ

బేస్తవారిపేట: మండలంలోని పూసలపాడులో ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాలను శనివారం పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ మండల మాజీ అధ్యక్షుడు, మాజీ సైనికుల సంక్షేమ సంఘ మండల కన్వీనర్ బొల్లా బాలిరెడ్డి, సర్పంచ్ మొగుళ్లూరి వెంకటేశ్వర్లు లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ చేసిన పత్రాలు అందజేశారు. పేద, మధ్య తరగతి ప్రజలకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అండగా నిలిచిందని, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని ఆదరించాలని నాయకులు కోరారు. ఎంపీటీసీ సభ్యురాలు తమ్మినేని కోటమ్మ, నాయకులు సందీప్‌రెడ్డి, భీమయ్య యాదవ్, వీఆర్వోలు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాల పంపిణీ

కొనకనమిట్ల: మండలంలోని గనివానిపాడులో గృహ నిర్మాణ లబ్ధిదారులకు శనివారం ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ పాలూరి లక్ష్మీసాంబ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో గృహాలు నిర్మించుకున్న పలువురికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసి పట్టాలు అందజేయటం సంతోషంగా ఉందని లబ్ధిదారులన్నారు. సంక్షేమమే లక్ష్యంగా పాలన చేస్తున్న ముఖ్యమంత్రి జగనన్నకు రుణపడి ఉందామని సర్పంచ్ లక్ష్మీసాంబ వెంకటేశ్వర్లు తెలిపారు. పాలూరి వెంకట సుబ్బయ్య, కాశయ్య, ఆకుమళ్ల చిన కాశీం పాల్గొన్నారు.

అక్కాచెల్లెమ్మలకు ఆస్తి అందించిన సీఎం జగన్



ఇంటి పట్టా అందిస్తున్న కౌన్సిలర్ భాగ్యలక్ష్మి

మార్కాపురం: చరిత్రలో ఎన్నడూలేని విధంగా ఇంటి స్థలంతో పాటు ఇల్లు కట్టించి ఇచ్చి రిజిస్ట్రేషన్ కూడా చేసి డాక్యుమెంట్లను అక్కాచెల్లెమ్మలకు ఇస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌హన్‌రెడ్డికే దక్కుతుందని కౌన్సిలర్లు ఫాతిమా షెక్షా, దొడ్డ భాగ్యలక్ష్మి అన్నారు. శనివారం జగనన్న ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాలు ఇంటింటికీ వెళ్లి అందించారు. ఎమ్మెల్యే అన్నా రాంబాబును, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు.

సిద్ధం సభను విజయవంతం చేయండి

● డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి



అన్నా రాంబాబు, ఎమ్మెల్యే



మాట్లాడుతున్న బూచేపల్లి శివప్రసాదరెడ్డి



వైఎస్సార్ సీపీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న తాటిపర్తి

తాళ్లూరు (దర్శి): మేదరమెట్ల హైవేలో ఆదివారం జరిగే సిద్ధం సభను విజయవంతం చేయాలని దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి కోరారు. తాళ్లూరు మండల వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులతో ఆయన శనివారం సమావేశమయ్యారు. అనంతరం శివరాత్రి పండగను పురస్కరించుకుని అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అన్నదానం ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ కార్యాలయంలో బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ బస్సుల్లో వెళ్లే వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మండలంలోని అన్నీ గ్రామాల నుంచి భారీగా వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తరలి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. 15 లక్షలకు పైగా జనాభా సిద్ధం సభకు వచ్చే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అభిమానులు ప్రజలందరూ హాజరై కార్యక్రమం విజయవంతం చేయాలని బూచేపల్లి విజ్ఞప్తి చేశారు. మండల కన్వీనర్ తూము వెంకట సుబ్బారెడ్డి, ఎంపీపీ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మారం వెంకారెడ్డి, వైస్ ఎంపీపీ ఇడమకంటి వెంకటేశ్వరరెడ్డి, స్టేట్ జనరల్ సెక్రటరీ ఐవీ సుబ్బారెడ్డి, జిల్లా కో ఆప్షన్ మెంబర్ షేక్ బుజ్జి, జేసీఎస్ కన్వీనర్ యాడిక శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీలు గోళ్లపాటి మోషే, పోశం మధుసూదన్‌రెడ్డి, కోట రామిరెడ్డి, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు మారం ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.

కురిచేడు: మేదరమెట్ల వద్ద ఆదివారం జరిగే సిద్ధం సభతో కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద శనివారం ఆయన నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్ధం సభకు అభిమానులందరూ రావాలని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డికి మద్దతు తెలపాలని కోరారు. ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేసి మళ్లీ వైఎస్ జగన్‌మోహనరెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలని, దర్శి ఎమ్మెల్యేగా తనను, ఒంగోలు ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీ మండల కన్వీనరు వైవీ సుబ్బయ్య, జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ సైదా, జి.దేవప్రసాదు, కండె గంగయ్య, కేసనపల్లి నాగేశ్వరరావు, సొసైటీ ప్రెసిడెంట్లు పోతిరెడ్డి నాగిరెడ్డి, ఆరె శ్రీనివాసరావు, మానం కోటయ్య, ఎంపీటీసీలు బుల్లం వెంకట నర్సయ్య, కానాల శివారెడ్డి, సర్పంచులు కేసనపల్లి కృష్ణయ్య, కాసు భాస్కర రెడ్డి, బొమ్మనబోయిన మహేష్ పాల్గొన్నారు.

పుల్లలచెరువు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తలపెట్టిన సిద్ధం సభను కార్యకర్తలు జయప్రదం చేయాలని యర్రగొండపాలెం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో వైఎస్సార్ సీపీ నూతన కార్యాలయం ప్రారంభించి అనంతరం కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నూరు శాతం అమలు చేసి, మీకు మేలు జరిగితే ఓటు వేయండని అన్న ఎకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు మళ్లీ జగనన్న సీఎం కావాలని కోరుకుంటున్నారన్నారు. నియోజకవర్గ పరిధిలో పెండింగ్‌లో ఉన్న నీటి బిల్లులు పూర్తిగా ఇవ్వడం జరిగిందని, గారపెంట గిరిజనులకు త్వరలోనే పట్టాలు అందజేస్తామని, అద్దంకి వద్ద జరిగే సిద్ధం సభకు కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. సమస్యలు పరిష్కరించేందుకు ప్రజలకు అందుబాటు ఉంటానని చెప్పారు. మండల పార్టీ కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి, ఎంపీపీ కందుల వెంకటయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, సర్పంచ్‌లు కోటిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, బాలునాయక్, వెంకటరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ డైరెక్టర్ రఘు పాల్గొన్నారు.

సిద్ధం సభ జయప్రదం చేయండి

మార్కాపురం: బాపట్ల జిల్లా కొరిశపాడు మండలంలోని పి. గుడిపాడు వద్ద జరిగే సిద్ధం సభను జయప్రదం చేయాలని మార్కాపురం నియోజకవర్గ కోఆర్డినేటర్, ఎమ్మెల్యే అన్నా రాంబాబు పిలుపునిచ్చారు. శనివారం ఆయన మార్కాపురంలో విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ సభకు హాజరై నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తాన్నారు. మార్కాపురం నియోజకవర్గంలోని మార్కాపురం పట్టణం, రూరల్, తర్లుపాడు, కొనకనమిట్ల, పొదిలి మండలాల నుంచి అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. సిద్ధం సభకు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని, అక్కడికి వచ్చే కార్యకర్తలకు, నాయకులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్నీ ఏర్పాట్లు నిర్వాహకులు పూర్తి చేశారన్నారు. రాష్ట్రంలో 3 సిద్ధం సభలు జరిగాయని, నేడు నాలుగో సిద్ధం సభ జరుగుతోందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రంలో పేదరికం తగ్గుతోందని, సమాజంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు సంక్షేమ పథకాలతో స్వయం ఉపాధి కార్యక్రమాలను చేపట్టి ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని, ఇవన్నీ కూడా నవరత్నాల అమలుతో సాధ్యమైందని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు.

సిద్ధం సభకు గిద్దలూరు నుంచి బస్సులు

గిద్దలూరు రూరల్: మేదరమెట్లలో ఆదివారం నిర్వహించబోయే సిద్ధం సభకు వైఎస్సార్ సీపీ సమన్వయకర్త, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పర్యవేక్షణలో గిద్దలూరు నుంచి 50 బస్సులు, నియోజకవర్గం మొత్తం మీద ఆరు మండలాల నుంచి 300 బస్సులు బయల్దేరనున్నాయి. వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, నాయకులు సిద్ధం సభను జయప్రదం చేసేందుకు ప్రయత్నించాలని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి కోరారు.

వైభవంగా కళ్యాణ మహోత్సవం



త్రిపురాంతకం స్వామి వారి కళ్యాణానికి హాజరైన భక్త జనులు

త్రిపురాంతకం: శ్రీపార్వతి సమేత త్రిపురాంతకేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం వేదపండితుల మంత్రోచ్ఛరణలు, మంగళ వాయిద్యాలల మధ్య రంగరంగ వైభవంగా జరిగింది. త్రిపురాంతకంలో మహాశివరాత్రి మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మహాశివరాత్రి పండగను పురస్కరించుకుని జాగారం రాత్రి మహన్యాస రుద్రాభిషేకం, లింగోద్భవ దర్శనం ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు. స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అర్చకులు ప్రసాదశర్మ, విశ్వనారాయణశాస్త్రిలు స్వామి అమ్మవార్ల తరపున వివాహ తంతు జరిపించారు. ఆలయాల ఈఓ చెన్నకేశవరెడ్డి, ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఐవీ సుబ్బారావు, సభ్యులు, భక్తజనులు పాల్గొన్నారు. జాగారం రాత్రి సామాజిక సత్రాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

సమాజానికి మార్గదర్శకులు పాత్రికేయులు



రమణయ్య కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న జంకె వెంకటరెడ్డి

మార్కాపురం: సమాజానికి మార్గదర్శకులు పాత్రికేయులని ఏపీఐఐసీ చైర్మన్, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి అన్నారు. శనివారం పశ్చిమ ప్రకాశం తొలిరతం పాత్రికేయులు ఒరుగంటి రమణయ్య వర్ధంతి కార్యక్రమాన్ని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జంకె మాట్లాడుతూ పాత్రికేయులు సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. పాత్రికేయ వృత్తి పవిత్రమైందని ఓవీ రమణయ్య, పాత్రికేయులకు ఆదర్శమని కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధునిగా, శ్రీశైలం ట్రస్టు బోర్డు మెంబర్‌గా మార్కాపురం ప్రాంత అభివృద్ధికి కృషి చేశారన్నారు. సీనియర్ పాత్రికేయులు, ఓవీ రమణయ్య కుమారుడు ఓవీ మల్లిక్ మాట్లాడుతూ పాత్రికేయులు వృత్తి విలువలను పాటించాలన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య పాత్రికేయులు వారధి అని కొనియాడారు. జాతీయ అవార్డు గ్రహీత టీఎస్ జగన్నాథ్, సీపీఐ ఏరియా కార్యదర్శి అందె నాసరయ్య, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు, ప్రతినిధులు పాల్గొని ఓవీ రమణయ్య కాంస్య విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

మానవతా సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న సభ్యులు

మార్కాపురం టౌన్: ఆర్థిక, అనారోగ్య కారణాలతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాన్ని మానవతా మార్కాపురం శాఖ ఆధ్వర్యంలో శనివారం ఆర్థిక సాయం అందించారు. పట్టణానికి చెందిన బొగ్గరపు సుజాత మురళీ దంపతులకు ఆర్థిక, అనారోగ్య సమస్యలుండటంతో సమాచారం తెలుసుకున్న మానవతా సంస్థ సభ్యులు 10వేల రూపాయల సాయాన్ని అందించారు. అధ్యక్ష, కార్యదర్శులు ఎస్. వెంకటేశ్వర్లు, గుంటక చెన్నారెడ్డి, ఉపాధ్యక్షులు కృష్ణారావు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ విజయానికి సమష్టిగా పనిచేయాలి

● తాటిపర్తి చంద్రశేఖర్



మట్లాడుతున్న ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్

త్రిపురాంతకం: నాయకులు, కార్యకర్తలంతా సమష్టిగా పనిచేసి వైఎస్సార్ సీపీని గెలిపించి తిరిగి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయాల్సిన అవసరం ఉందని యర్రగొండపాలెం నియోజకవర్గ సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్ పేర్కొన్నారు. త్రిపురాంతకంలో వైఎస్సార్ సీపీ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చారన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో నాయకులకు కార్యకర్తలకు అందుబాటులో ఉండి తాను పనిచేస్తానని హామీ ఇచ్చారు. గతంలో కంటే నేడు వైఎస్సార్ సీపీ నియోజకవర్గంలో బలంగా ఉందన్నారు. వెలుగొండ ప్రాజెక్ట్‌ను పూర్తి చేసి ముఖ్యమంత్రి జాతికి అంకితం చేశారని చెప్పారు. ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానిది, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదన్నారు. గ్రామాల్లో ఆగిపోయిన్ వాటర్ బిల్స్ ఇటీవల విడుదల చేయించినట్లు పేర్కొన్నారు. సిద్ధం సభకు కదిలి రావాలని తాటిపర్తి పిలుపు ఇచ్చారు. పలు గ్రామాలకు చెందిన ప్రముఖులు పార్టీలో చేరేందుకు రావడంతో వారితో చర్చలు జరిపారు. సమావేశంలో ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, సర్పంచ్ పి.వెంకటలక్ష్మి, వైఎస్సార్ సీపీ కన్వీనర్ ఎస్.పోలిరెడ్డి, సచివాలయ కన్వీనర్ చల్లా యల్లారెడ్డి, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి ఆర్‌వీ పిచ్చయ్య యాదవ్, వైఎస్సార్ సీపీ నాయకులు శాసం రంగబాబు, మహిళా కార్యదర్శి సరళ కుమారి ఉన్నారు.

జగన్‌ను మళ్లీ సీఎం చేసుకునేందుకు ప్రజలు సిద్ధం

● డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి



బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి ఘన స్వాగతం పలుకుతున్న స్థానికులు

దర్శి: రాష్ట్ర ప్రజలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి స్పష్టం చేశారు. పట్టణంలోని 9వ వార్డులో మన ఊరు మన శివన్న కార్యక్రమం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కేవీ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం జరిగింది. జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డిలకు ఘన స్వాగతం పలికారు. బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో, రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగరడం ఖాయమన్నారు. జగనన్న చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి చూసి చంద్రబాబుకు భయం పట్టుకుందని చెప్పారు. బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 175కి 175 సీట్లు కైవసం చేసుకోవడం ఖాయమని, 2024లో మళ్లీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పాటవుతుందని స్పష్టం చేశారు. షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ఎం బాషా, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గాలిమూటి దేవప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ షకీలా అమీన్ బాషా, నెడ్‌కాప్ డైరెక్టర్ సానికొమ్ము తిరుపతిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కట్టికోట హరీష్, బీరం వెంకటేశ్వరరెడ్డి, పానుగంటి కోటేశ్వరరావు, కొల్లా ఉదయ్‌భాస్కర్, మున్నెల్లి రఘునాథరెడ్డి, వెన్నపూస నాగిరెడ్డి, కాకుమాను సుబ్బారెడ్డి, పోలిరెడ్డి, పొన్నపాటి శౌరిరెడ్డి, సాగర్ ప్రాజెక్టర్ మాజీ వైస్ చైర్మన్ సద్ది పుల్లారెడ్డి, వాకా శ్రీనివాసరెడ్డి, పూర్ణ చంద్రారెడ్డి, తూము రామకోటిరెడ్డి, పాణెం పద్మ, మేడగం అంజిరెడ్డి, కౌన్సిలర్‌లు మేడం మోహన్‌రెడ్డి, ఆవుల జ్యోతి శివారెడ్డి, జగన్నాథం మోహన్‌బాబు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కేసరి రాంభూపాల్‌రెడ్డి, ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు బండి గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

30 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరిక

కురిచేడు: మండలంలోని గంగదొనకొండ గ్రామానికి చెందిన 30 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో దర్శి ఇన్‌చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి సమక్షంలో శనివారం చేరారు. వారిని స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కారాలంయలో శివప్రసాదరెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. వైఎస్సార్ పార్టీ నాయకులకు, బీసీలకు ఇస్తున్న ప్రాధాన్యంపై ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు గంగదొనకొండ గ్రామ మాజీ సర్పంచ్ కసిబిసి వెంకటేశ్వర్లు తెలిపారు. పార్టీ విజయం కోసం కృషి చేస్తామని, డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి, చెవిరెడ్డి భాస్కరరెడ్డిల గెలుపునకు కష్టపడి పనిచేస్తామని వెంకటేశ్వర్లు తెలిపారు. నుసుం ప్రతాపరెడ్డి, వీరగంథం కోటయ్య, వైవీ సుబ్బయ్య, కసిబిసి వెంకటేశ్వర్లు, ఎన్నాబత్తుల శ్రీను, పూజారి ఎల్లయ్య, మోడికృష్ణ, మోడి ఆదినారాయణ, ఎన్నాబత్తుల నాగరాజు, బత్తుల గంగాధర్, కండె గోపి, కండె శ్రీను, ఎన్నాబత్తుల నాగయ్య, బత్తుల నాగయ్య, కంచెర్ల తిరుపతయ్య, కండె ఏడుకొండలు, కండె గుర్నాథం, కండె గంగయ్య, కసిబిసి వెంకట సుబ్బయ్య, కండె బాల వెంకటేశ్వర్లు, నరాల గాలెయ్య, నరాల నాగయ్య, పోటు వెంకటేశ్వర్లు, పోటు వెంకట శ్రీను, పూజారి కోటయ్య, పూజారి పెద్ద కోటయ్య, పూజారి రోశయ్య, పూజారి మల్లికార్జున, పసుమర్తి బాలమూర్తి పాల్గొన్నారు.

మరో పది కుటుంబాలు కూడా..

దొనకొండ: మండలంలోని చందవరం గ్రామానికి చెందిన ముడమంచు పోలురాజు ఆధ్వర్యంలో 10 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో శనివారం చేరాయి. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో దర్శి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, ఇన్‌చార్జి బూచేపల్లి శివప్రసాదరెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. సర్పంచ్ వజ్రగిరి రాణి సాలోమన్, ఎంపీటీసీ బందారు రాజు, పిల్లి ఓబులరెడ్డి, గుమ్మా వెంకటేశ్వర్లు, ద్వారకచర్ల చెంచిరెడ్డి, ఢిల్లీ కోటిరెడ్డి, కోట్ల వెంకటనారాయణరెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

గిద్దలూరు రూరల్: రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలైన సంఘటన పట్టణ శివారు వివేకానంద కాలనీ సమీపంలో శనివారం జరిగింది. అందిన వివరాల ప్రకారం.. కె.ఎస్.పల్లెకు చెందిన వెంకటరెడ్డి తన కుమార్తె అరుణ, మనువడు రఘురెడ్డిలు కలిసి బైక్‌పై గిద్దలూరుకు వస్తున్న సమయంలో గిద్దలూరు నుంచి నంద్యాల వైపుగా వెళ్తున్న బొలెరో వాహనం ఢీకొట్టింది. అనంతరం వారు ముగ్గురూ కిందపడి గాయాలపాలయ్యారు. చికిత్స కోసం వారిని స్థానికులు పట్టణంలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి వాహనాలను పోలీసుస్టేషన్‌కు తరలించారు.



గురుకులంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



గురువులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

యర్రగొండపాలెం: స్థానిక గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు శనివారం అపూర్వ సమ్మేళనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన విద్యార్థులకు చదువుల బడిగా గురుకుల పాఠశాల ఆవిర్భవించి ఉన్నత శిఖరాలను అధిష్టించే అదృష్టాన్ని కలిగించిందన్నారు. 1993–2023 బ్యాచ్‌లకు చెందిన తాము పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. వివిధ ఉద్యోగాల్లో స్థిరపడిన వారు, పదవీ విరమణ చేసిన వారు, ఆయా ప్రాంతాల్లో నాయకులుగా పేరు ఉన్న వారు సమ్మేళనంలో పాల్గొన్నారు. అనంతరం వారికి విద్యాబుద్ధులు నేర్పించిన గురువులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. సమ్మేళన నిర్వాహకులు అంజిరెడ్డి, డి.లక్ష్మణ్‌నాయక్, ఆర్.రాములు నాయక్, ఆర్.కృష్ణా నాయక్, సిద్ధయ్య, నాగేశ్వరనాయక్, హరియా నాయక్, శివ, ఆనంద్ పాల్గొన్నారు.

సిద్ధం సభను విజయవంతం చేయాలి

పెద్దారవీడు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తలపెట్టిన సిద్ధం సభను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని వై.పాలెం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్ పిలునిచ్చారు. పెద్దారవీడులో శనివారం రాత్రి కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం జరగనున్న సిద్ధం సభకు భారీగా నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని కోరారు.